# <u>పత్రిక ప్రకటన</u>

వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ సి.పార్ధసారధి గారు తేదీ: 27.10.2018న మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ మరియు హాకా అధికారులతో ప్రత్తి, మక్కలు, పెసర్లు మరియు సోయా బీన్ కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ సంచాలకులు, వ్యవసాయ శాఖ మార్క్‌ఫెడ్, హాకా సంచాలకులు పాల్గొన్నారు.

1) పత్తి కొనుగోలుకై ఇప్పటివరకు 106 మార్కెట్ కమీటీలలో 27 మార్కెట్లనుండు 207 జిన్నింగ్ మిల్లులనందు కోనుగోలు కేంద్రములను ఏర్పాటు చేయడమైనది. ఇప్పటి వరకు మొత్తం 6.64 లక్షల క్వింటాళ్ల పత్తిని ప్రైవేట్ వ్యాపారస్తులు కోనుగోలు చేయడం జరిగింది. క్వింటాలుకు Maximum ధర 5700/- పలుకుతుంది. ప్రస్తుతం మార్కెట్ లో ప్రత్తి ధర MSP కంటే అదనముగా ఉన్నందున కొనుగోలు కేంద్రములు ప్రారబించినను CCI కేవలం 20 క్వింటాళ్ళు మాత్రమే కొన్నది.
2) మక్కలు పండించిన రైతుల వద్ద నుంచి కనీస మద్ధతు ధర అనగా రూ. 1,700/- కు కొనుగోలు చేయుటకు ఈ సంవత్సరం 259 కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 187 కేంద్రాలను ప్రారంభించి, 189.00 కోట్ల విలువైన 1,11,614 మెట్రిక్ టన్నుల పరిమానమును కొనుగోలు చేయడమైనది.
3) పెసర్లు పండించిన రైతుల వద్ద నుంచి కనీస మద్ధతు ధర అనగా రూ. 6975 /- కు కొనుగోలు చేయుటకు ఈ సంవత్సరం 9 కేంద్రాల గాను ఇప్పటి వరకు 8 కేంద్రాలను ప్రారంభించి, 85.30 కోట్ల విలువైన 12,219 మెట్రిక్ టన్నుల పరిమానమును కొనుగోలు చేయడమైనది. పెసర్లు ధర మార్కెట్లో MSP కంటే చాలా తక్కువగా వున్నందున, భారత ప్రభుత్వము విధించిన కొనుగోలు లక్ష్యం 11,500 MT నుంచి మరింత పెంచవలసినదిగా కోరడం జరిగింది.
4) సోయాబీన్ కొనుగోలుకై, కేంద్రం నుంచి, 70250 MTs సేకరించుటకు అనుమతి పొందడమైనది. కాని మార్కెట్లలో ధరలు కనీస మద్ధతు ధరకు చేరువలో వున్నందున ఇప్పటివరకు 26 కేంద్రాలను ప్రారంభించి, 2371 MTs మాత్రమే కోనుగోలు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ సంచాలకులు శ్రీమతి లక్ష్మీబాయి గారు, మార్క్‌ఫెడ్, హాకా ఎం.డి. శ్రీ సురేందర్ రెడ్డి గారు మరియు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.